ప్రజాశక్తి

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావుకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న వైసిపి అభ్యర్థి కేశినేని నాని. చిత్రంలో ఎంఎల్ఏ అభ్యర్థులు తిరుపతిరావు, స్వామిదాసు, సామినేని

ఊపందుకున్న నామినేషన్లు

ఎన్‌టిఆర్‌లో మొత్తం 39, విజయవాడ పార్లమెంట్‌కు ఆరు, అసెంబ్లీలకు 33

కృష్ణాలో మొత్తం 31, మచిలీపట్నం పార్లమెంట్‌కు ఆరు, అసెంబ్లీలకు 28

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : నామినేషన్ల పర్వంలో నాల్గొవ రోజైన సోమవారం నామినేషన్ల పర్వం ఊపందుకుంది. రెండు జిల్లాల్లోనూ నామినేషన్లు భారీగా దాఖలయ్యాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీటిలో విజయవాడ పార్లమెంట్‌కు ఆరుగురు, ఏడు అసెంబ్లీ స్థానాలకు 33 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కృష్ణాజిల్లాలో మొత్తం 31 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో మచిలీపట్నం పార్లమెంట్‌కు 3, అసెంబ్లీ స్థానాలకు 28 దాఖలయ్యాయి.

విజయవాడ పార్లమెంట్‌కు వైసిపి తరపున కేశినేని శ్రీనివాస్ (నాని), కేశినేని శ్వేత చౌదరి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు సమర్పించారు. నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ తరపున సయ్యద్ కమురున్నీసా, ఆల్ ఇండియా జైహింద్ పార్టీ తరపున ఎన్.దశరథ రామిరెడ్డి, ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున సిహెచ్ గంగాధర్ గాంధీ, స్వతంత్ర అభ్యర్థిగా డి.మల్లిఖార్జున రావు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. విజయవాడ పశ్చిమ అసెంబ్లీ స్థానానికి ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి తరపున రేష్మ మహమూద్, ఫిరమిడ్ పార్టీ (మిగతా 2లో)

టెన్త్‌లో అవే స్థానాలు

- 90.05 శాతం ఉత్తీర్ణతతో కృష్ణాకు 11వ స్థానం
- 88.76 శాతం ఉత్తీర్ణతతో ఎన్‌టిఆర్‌కు 13వ స్థానం
- రెండు జిల్లాల్లోనూ గతేడాదికన్నా పెరిగిన ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : పదో తరగతి ఫలితాల్లో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలు గత ఏడాది సాధించిన స్థానాలనే నిలబెట్టుకున్నాయి. గత ఏడాదికన్నా ఉత్తీర్ణతా శాతం పెరిగినా రాష్ట్రస్థాయిలో మాత్రం యథాతథ స్థితిని కొనసాగించాయి. ఫలితాల్లో కృష్ణాజిల్లా 90.05 శాతంతో 11వ స్థానం, 88.76 శాతంతో ఎన్‌టిఆర్ జిల్లా 13వ స్థానంలో నిలిచాయి. అయితే ఉత్తీర్ణతా శాతాన్ని మాత్రం గణనీయంగా పెంచుకున్నాయి. కృష్ణాజిల్లాలో 21,112 మంది పరీక్షలకు హాజరుకాగా, 19,011 మంది ఉత్తీర్ణత పొంది 90.05 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. గతేడాది ఫలితాలతో పోలిస్తే 15.35 శాతం అధికంగా ఉత్తీర్ణతా శాతం ఉంది. ఉత్తీర్ణతా శాతంలో బాలికలే ముందు నిలిచారు. జిల్లాలో ఈఏడాది 11,138 మంది బాలురు పరీక్షలు రాయగా, 9,833 మంది ఉత్తీర్ణత సాధించి 88.28 శాతం ఫలితాలు పొందారు. 9, 974 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా, 9,178 మంది ఉతీర్ణత పొంది 92.02 శాతం ఫలితాలు సాధించారు. గతేడాది 19,670 మంది హాజరుకాగా, 114,688 మంది ఉత్తీర్ణత పొంది 74.67 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 94 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. వీటిలో 20 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా 88.76 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ స్థానంలో నిలిచింది. గత ఏడాది కన్నా 15.36 శాతం ఉత్తీర్ణత పెరిగినా జిల్లా 13వ స్థానానికే పరిమితమైంది. 2023 ఫలితాల్లో ఎన్‌టిఆర్ జిల్లా 73.07 శాతం ఉతీర్ణత సాధించింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన పరీక్షలకు జిల్లా నుండి 24,763 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 20,541 మంది ప్రథమ స్థానం, 3,007 మంది ద్వితీయ స్థానం, 1,215 మంది తతీయ స్థానం సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో బాలుర విభాగానికి సంబంధించి 14,401 మంది హాజరు కాగా, 12420 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల విభాగంలో 13,498 మంది (మిగతా 2లో)

మున్సిపల్ విద్యార్థుల హవా

- సత్తా చాటిన విఎంసి పాఠశాలలు
- కార్పొరేట్‌కు ధీటుగా ఫలితాలు

దేవరశెట్టి భవానీశంకర్ (594), ఎస్‌టివిఆర్ ఎంసిహెచ్ఎస్, దుర్గాపురం

గాడెల్లి సువర్షిత (594), జిడిఇటి ఎంసిహెచ్ఎస్, పటమట

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ సత్తా చాటారు. నగర పరిధిలో గల 29 మున్సిపల్ హైస్కూల్‌లోని 2,621 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. వీరిలో 2,121 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఫలితాలు సాధించి కార్పొరేట్ పాఠశాలలకు పోటీగా నిలిచారు. వించిపేట ఎస్ఎన్ఎంసి ఉర్దూ బాలికల హైస్కూల్ నూరు శాతం ఫలితాలు సాధించింది. 22 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. పటమట జిడిఇటిఎంసి హైస్కూల్ 96.31 శాతం ఉత్తీర్ణత సాధించి రెండో స్థానంలో నిలిచింది. ఈస్కూల్‌కు చెందిన 217 మంది పరీక్షలు రాయగా, 209 మంది ఉత్తీర్ణులయ్యారు. కృష్ణలంక విఎంఆర్ఆర్ మున్సిపల్ బాలికల హైస్కూల్‌కు చెందిన 55 మంది పరీక్షలు రాయగా, 52 మంది ఉత్తీర్ణులై 94.55 శాతం ఫలితాలు సాధించి (మిగతా 2లో)

ఇండియా వేదిక బలపరచిన సిపిఎం గన్నవరం అభ్యర్థి

కళ్లం నేడు నామినేషన్

హాజరుకానున్న వేదిక రాష్ట్ర నేతలు

ప్రజాశక్తి - గన్నవరం

కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈసందర్భంగా గన్నవరంలోని కామ్రేడ్ చింతపల్లి పాపారావు కార్యాలయం (సిపిఎం కార్యాలయం)లోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాల్‌లో ఉదయం 10 గంటలకు సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాతయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, ఆ పార్టీ మచిలీపట్నం అభ్యర్థి గురు కృష్ణ, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు తదితరులు పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి గాంధీబొమ్మ సెంటర్, వెంకటేశ్వర థియేటర్ సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ మీదుగా తిరిగి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తారు. సభ, ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేశామని సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు.

ఓటు కార్డు చూపుతున్న కలెక్టర్ డిల్లీరావు

ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి కర్తవ్యం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నైతిక బాధ్యతగా మే 13న ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. అమరావతి యోగా, ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఉచిత వేసవి ప్రత్యేక యోగా తరగతులను కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)లో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడి.. దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కు అని ప్రజలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్లిప్తతను తొలగించి ఓటింగ్ శాతాన్ని పెంచడంలో (మిగతా 2లో)

భూ నిర్వాసితులకు పరిహారంలో నిర్లక్ష్యం
బాధితులకు అండగా సిపిఎం పోరాటాలు

గన్నవరం నియోజకవర్గంలో ఎంతో మంది బాధిత రైతులకు న్యాయం

కథనం మధ్య పేజీలో

మొదటి పేజీ తరువాయి

నామినేషన్ వేస్తున్న గద్దె రామ్మోహన్

నామినేషన్ వేస్తున్న సింహాద్రి చంద్రశేఖరరావు

ఊపందుకున్న నామినేషన్లు

ఆఫ్ ఇండియా తరపున మోహన డి ప్రసాద్, బిఎస్‌పి తరపున మద్దిరాల వినోద్ కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా శీరం నాగమల్లేశ్వరరావు, ఈట్ల భవాని, పొప్పూరి అశోక్ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ వేశారు. విజయవాడ సెంట్రల్‌కు 8 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి తరపున వెలంపల్లి శ్రీనివాసరావు, జాతీయ జనసేన పార్టీ తరపున కె.శివశంకర్, జై భారత్ నేషనల్ పార్టీ తరపున శ్రీధర దక్షిణామూర్తి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి తరపున జి.ఫణిరాజ్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎం.ప్రశాంత్ కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా బొప్పన గాంధీ, డి.సుభాషిణి, ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున బి. త్రినాధ స్వామి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు సమర్పించారు. విజయవాడ తూర్పుకు ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. టిడిపి తరపున గద్దె రామోహన్, గద్దె అనూరాధ, ఒక్కో సెట్ చొప్పున, వైసిపి తరపున కోగంటి సుధీర రెండు సెట్లు, స్టూడెంట్ యునైటెడ్ ఫర్ నేషన్ తరుపున జి.వెంకటరెడ్డి, తెలుగు రాజాధికార సమితి పార్టీ తరపున వై.వినయ్ కుమార్ తంబి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున జె.అనీల్ కుమార్ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. మైలవరం అసెంబ్లీకి ఐదుగురు నామినేషన్లు వేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఐఎన్‌సి) తరపున బొర్రా కిరణ్, అక్కల నాగేంద్ర ప్రసాద్ ఒక్కో సెట్, టిడిపి తరపున వసంత వెంకట కష్ణ ప్రసాద్ రెండు సెట్లు, వసంత శిరీష, వేములపల్లి వద్వీ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ వేశారు. నందిగామకు టిడిపి తరపున తంగిరాల సౌమ్య ఒక సెట్ నామినేషన్ వేశారు. తిరువూరుకు ఇద్దరు నామినేషన్లు వేశారు. టిడిపి తరపున కొలికపూడి శ్రీనివాసరావు, జనవాహిని తరపున బి.నాగరాజు ఒక్కో సెట్ వేశారు. జగ్గయ్యపేటకు ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి తరపున సామినేని విమల, స్వతంత్ర అభ్యర్థులు జె.అహరోన్, ఎం.ఫ్రాన్సిస్, ఐ.వెంకటేశ్వర్లు ఒక్కో సెట్ చొప్పున, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ తరపున కె. మధు నాలుగు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు సంబంధించిన వివరాలను ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు ఒక ప్రకటనలో వెల్లడించారు.

నామినేషన్ వేస్తున్న వెలంపల్లి శ్రీనివాసరావు

అలాగే మచిలీపట్నం పార్లమెంటుకు వైసిపి తరపున సింహాద్రి చంద్రశేఖర రావు, బిఎస్‌పి తరపున దేవమణి దేవరపల్లి, స్వతంత్ర అభ్యర్థిగా గూడవల్లి వెంకట కేదారేశ్వర రావు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. గన్నవరం అసెంబ్లీ స్థానానికి జై భీమ్రావు భారత్ పార్టీ అభ్యర్థిగా కలపర్తి భాస్కరరావు, స్వతంత్ర అభ్యర్థిగా కొర్రపోలు శ్రీనివాసరావు ఒక్కో సెట్ నామినేషన్లు వేశారు. గుడివాడ స్థానానికి వైసిపి తరపున కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) రెండేసి చొప్పున నామినేషన్లు వేశారు. టిడిపి తరపున రాము వెనిగండ్ల, జాతీయ జనసేన పార్టీ తరపున నల్లగంచు వెంకట రాంబాబు, స్వతంత్ర అభ్యర్థిగా రేమల్లి నీలకాంత్, జై భారత్ నేషనల్ పార్టీ తరపున హేమంత్ కుమార్ అల్లూరి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. పెడన స్థానానికి టిడిపి తరపున కాగిత కష్ణ ప్రసాద్, కాగిత శిరీష, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున సొంటి నాగరాజు, బిఎస్‌పి తరపున ఈడే కాశీ విశ్వేశ్వరరావు, స్వతంత్ర అభ్యర్థులుగా జమదగ్ని రాజులపాటి, సేనాపతి గోపి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. మచిలీపట్నం స్థానానికి వైసిపి తరపున పేర్ని వాకా సాయి కష్ణ మూర్తి, బిఎస్‌పి తరపున సౌదాడ బాలాజీ, స్వతంత్ర అభ్యర్థి చితపల్లి మనోహర్, భారత చైతన్య యువజన పార్టీ తరపున కోన నాగార్జున, ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అవనిగడ్డ స్థానానికి జనసేన తరపున బుద్ధ ప్రసాద్ మండలి రెండు సెట్లు వేశారు. పామర్రు అసెంబ్లీకి వైసిపి తరుపున అనిల్ కుమార్ కైలే, జ్ఞానమణి కైలే, బిఎస్‌పి తరపున బాబు రాజేంద్రప్రసాద్ రాయవరపు ఒక్కో సెట్ దాఖలు చేశారు. పెనమలూరు అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా పచ్చిపాల కనక దుర్గారావు, రాము గోగం, బిఎస్‌పి తరపున సోము మహేశ్వరరావు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు వీటిని అందజేశారు.

ముున్సిపల్ విద్యార్థుల హవా

(మొదటి పేజీ తరువాయి)

మూడో స్థానంలో నిలిచింది. రాజరాజేశ్వరిపేటలోని కేర్ అండ్ షేర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు 112 మంది పరీక్షలు రాయగా, 105 మంది ఉత్తీర్ణత పొంది 93.75 శాతం ఫలితాలు సాధించారు. భవానీపురం ఎస్‌ఎంఎ కుద్దూస్ ఉర్దూ హైస్కూల్ విద్యార్థులు 55 మంది పరీక్షలు రాయగా, 51 మంది ఉత్తీర్ణులై 92.73 ఫలితాలు సాధించారు. అరండల్‌పేటలోని ఎపిజె అబ్దుల్‌కలామ్ మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ విద్యార్థులు 28 మంది పరీక్షలు రాయగా, 25 మంది పాసయ్యి 89.29 శాతం ఉత్తీర్ణత సాధించారు. కృష్ణలంక ఎపిఎస్‌ఆర్‌ఎంసి హైస్కూల్‌కు చెందిన 71 మంది పరీక్షలు రాయగా, 62 మంది ఉత్తీర్ణులయ్యారు. సత్యనారాయణపురం ఎకెటిపిఎంసి హైస్కూల్‌లోని 306 మంది పరీక్షలు రాయగా, 266 మంది ఉత్తీర్ణులయ్యారు. ముత్యాలంపాడు జిఎస్‌ఆర్‌ఎంసి హైస్కూల్‌కు చెందిన 41 మంది పరీక్షలు రాయగా, 35 మంది ఉత్తీర్ణులయ్యారు. వన్‌టౌన్‌లోని మౌలానా ఆజాద్ మునిసిపల్ హైస్కూల్లో 51 మందికి 43, రాజీవ్‌నగర్ రాజీవ్‌గాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్కూల్‌లో 61 మందికి 51 మంది, వించిపేటలోని ఎంపిపి ఎంపిఎల్ హైస్కూల్‌లో 18 మందికి 15 మంది, మొఘల్రాజపురంలోని బిఎస్‌ఆర్‌కె ఎపిఎల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 136 మందికి 112 మంది ఉత్తీర్ణులయ్యారు. పూర్ణానందంపేటలోని ఎస్‌కెఎస్‌ఆర్ ఎంపిఎల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 36 మందికి 29 మంది, విద్యాధరపురంలోని డిఎస్‌ఎంపిఎల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 111 మందికి 89 మంది, రామరాజ్యనగర్‌లోని జిఎన్‌ఆర్‌ఎంసి హైస్కూల్‌లో 74 మందికి 59 మంది, పటమటలంకలోని విఎంసి హైస్కూల్‌లో 77 మందికి 61 మంది పాసయ్యారు. మాచవరం టిఎంఆర్‌సి ఎంపిఎల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 123 మందికి 97 మంది, వన్‌టౌన్‌లోని పిఎస్‌ఎంపిఎల్ కార్పొరేషన్ బాలుర హైస్కూల్‌లో 61 మందికి 48 మంది, కృష్ణలంక శివశంకర్‌పురంలోని ఎస్‌విఆర్‌ఎంసి హైస్కూల్లో 37 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించారు. సూర్యారావుపేటలోని ఎస్‌కెఆర్‌ఎంఆర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కల్‌లో 73 మందికి 57 మంది, కె కండ్రికలోని ఎన్ఎస్‌సిబి శ్రీ బివిఎస్‌ఆర్‌ఎంసి హైస్కూల్‌లో 129 మందికి 100 మంది, ఎల్‌బి నగర్‌లోని ఎస్‌పిఎస్ మునిసిపల్ హైస్కూల్‌లో 153 మందికి 118 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. కొత్తపేటలోని ఎడిఎంసిహెచ్‌ఎస్‌లో 55 మందికి 42 మంది, దుర్గాపురంలోని ఎస్‌టివిఆర్‌ఎంపిఎల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 113 మందికి 83 మంది, వాంబేకాలనీలోని డిఆర్ జెడిఎం ఎంపిఎల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 88 మందికి 64 మంది, అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంకె బేగ్ మున్సిపల్ స్కూల్‌లో 156 మందికి 108 మంది, గవర్నర్‌పేటలోని సివిఆర్‌జి ఎంపిఎల్ హైస్కూల్‌లో 50 మందికి 32 మంది, వన్‌టౌన్‌లోని గాంధీజి మునిసిపల్ స్కూల్‌లో 112 మంది పరీక్షలు రాయగా 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు.

టెన్త్‌లో అవే స్థానాలు

హాజరుకాగా 12343 మంది ఉత్తీర్ణత పొందారు.

ఎకెటిపిఎంజి మున్సిపల్ పాఠశాల విద్యార్దికి అత్యధికంగా 590 మార్కులు

కృష్ణాజిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా మార్కులు సాధించారు. జిల్లాలోని 31 మంది విద్యార్థులు పదో తరగతిలో 575కుపైగా మార్కులు సాధించారు. ఎకెటిపిఎంజి హైస్కూల్ గుడివాడ విద్యార్థి అల్లంపల్లి భానుప్రసన్న అత్యధికంగా 590, ఉయ్యూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి తుమ్మల అఖిల్ 588, గుడ్లవల్లేరు మండలం కౌతవరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి పెనుమూడి మనుబాలాజీ 586, కోడూరు జడ్పీ పాఠశాల విద్యార్థి యర్రెడ్డి ఉజ్వల 586 మార్కులు సాధించారు.

ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి కర్తవ్యం

విస్తృత ప్రజా భాగస్వామ్యం అవసరమన్నారు. పవిత్రమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. మే 13న పోలింగ్ జరగనుందని ఆ రోజు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీ విశ్వనాథ్, యోగా గురువు అంకాల సత్యనారాయణ, అమరావతి యోగా, ఏరోబిక్స్ అసోసియేషన్ కోశాధికారి ఎ.లావణ్య కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 84.56 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 84.56 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 259 మంది విద్యార్థులు హాజరు కాగా, వీరిలో 219 మంది ఉత్తీర్ణత సాధించారు. 69 మంది బాలురులకు 57 మంది, 190 మంది బాలికలకుగాను 162 మంది ఉత్తీర్ణులయ్యారు. 84.56 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎ కొండూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ స్కూల్, జగ్గయ్యపేట, విసన్నపేటల్లో గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ బాలల పాఠశాలల నుండి 69 మంది పరీక్షలు రాయగా, 57 మంది ఉత్తీర్ణత సాధించారు. నందిగామ, కొండపల్లి, మైలవరం, కొండపర్వ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల పాఠశాలల నుండి 190 మంది పరీక్షలు రాయగా162 మంది ఉత్తీర్ణత పొందారు. మొత్తంగా 259 మంది విద్యార్థులకు గాను 219 మంది ఉత్తీర్ణత సాధించారు. గిరిజన బాలబాలికలు మంచి ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జె.సునీతను, విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేకంగా అభినందించారు.

టిడిపి నేత రామారావును బుజ్జగించిన నేతలు

ప్రజాశక్తి - తిరువూరు : టిడిపి తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు అవమాన పర్చుటంతో ఆగ్రహంతో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావును ఆ పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తదితరులు బుజ్జగించారు. తిరువూరులోని రామారావు నివాసానికి వెళ్లి జరిగిన ఘటనపై నేతలు ఆయనను అడిగి తెలుసుకున్నారు.

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA

I.A.No.239/2024 in O.S.No.475/2024

Between:

1. Devagiri Rama Koti Reddy and 6 others ... Petitioners / Plaintiffs

AND

Thammina Appa Rao and 6 Others ... Respondents/ Defendants

Respondents/ Defendants No.1&7:

R1: Thammina Appa Rao, S/o. Krishna, R/o. Apparaopet Village, Suburb of Pathapadu Village, Vijayawada Rural Mandal, NTR Dist.

R7: Ghanta Siva Venkata Ratna Kumar, S/o. Venkateswara Rao, R/o. D.No.41-5-33, Patha Police Station Road, Krishna Lanka, Vijayawada, NTR Dist.

పై నెంబరు దావాను వాదులు, ప్రతివాదులపై డిక్లరేషన్ మరియు పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తము దావా దాఖలు చేసి, అందులో ఐ.ఏ.239/2024 ఇంజక్షన్ పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం.1&7లకు ఐ.ఏ. నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయునిమిత్తము పై కోర్టు వారు ది.30-04-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కావున సదరు రెస్పాండెంట్ నెం.1&7 ది.30-04-2024వ తేదీన పైన సూచించిన కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10.30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను లేని యెడల మీ పరోక్షము యందు తీర్మానించేదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేది: 30-04-2024

అన్నపురెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, అడ్వకేట్
ఫ్లాట్ నెం.108, సిద్ధార్థ అపార్ట్‌మెంట్స్,
డి.నెం.24-3-47, ఐనాక్స్ థియేటర్ ప్రక్కన,
ఆంధ్రరత్న రోడ్, గాంధీనగర్, విజయవాడ

మహారాజశ్రీ శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జికోర్టులో

I.A.No.2/2023,
LAOP No: 2/2023

Between:

ఎస్.రమేష్ .... **పిటిషనర్**

మరియు

ది లాండ్ అక్విజేషన్ ఆఫీసర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA) (FAC) తెలుగు గంగా డిస్ట్రిబ్యూటరీ శ్రీకాళహస్తి.

మరియు 18వగైరా ... **రెస్పాండెంట్స్**

To

R 22: టి.వెంకట రామకుమార్ S/o. లేట్ లక్ష్మీ నారాయణ శాస్త్రి

R 23: టి.వెంకట వేణు గోపాలక్రిష్ణ S/o. లేట్ లక్ష్మీ నారాయణశాస్త్రి

R 24: టి.వెంకట ప్రవీణ్ S/o. లేట్ లక్ష్మీ నారాయణశాస్త్రి

నివాసం: ఉప్పలూరు గ్రామం మరియు పోస్ట్, కంకిపాడు మండలం, క్రిష్ణా డిస్ట్రిక్

నోటీసు

ఇందుమూలంగా R22 to R24 అయిన మీకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు 19వ రెస్పాండెంట్‌గా చేరుటకు గాను యస్.రమేష్ అను అతను దాఖలు చేసిన I.A.No.2/2023 నందు 2వ రెస్పాండెంట్ అయిన టి.యం.మీనాక్షమ్మ మరణించి నందున కోర్టువారు ఆమె వారసులు అగు మీకు నోటీసులు జారీ చేయగా మీకు కోర్టు ద్వారా జారీ కానందున ఈ పత్రికా ముఖంగా నోటీసులుజారీ చేయడమైనది. కావున I.A.No.2/2023 టి.యం.మీనాక్షమ్మకి వారసులుగా R22 to R24 , మిమ్మల్ని కలుపుటకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల07.05.2024న ఉదయం 10:30 గంటలకు మీరుగానీ మీ తరపున లాయరు గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కొనవచ్చును. అట్లు హాజరై కాకున్న మీ పరోక్షమున సదరు పిటిషను తీర్మాంచినడునని తెలియ జేడమైనది.

ఇట్లు
సి.వెంకటస్వామి
పిటిషనర్ తరపు న్యాయవాది
శ్రీకాళహస్తి

ప్రకటన

నా క్లయింటు కృష్ణాజిల్లా, నాగాయలంక, మండలం, ఎలిశెట్టి దిబ్బ గ్రామస్తులు అయిన ప్రస్తుతం కె.వి.రంగారెడ్డి జిల్లా, బోదపల్లి మరియు ఘట్‌కేసరి కాపురస్తులుగా వున్న చెన్ను కేదర్‌బాబు తండ్రి : ఆంజనేయులుగారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం మేము తెలియజేయునది ఏమనగా :

నా క్లయింటుకు బాపట్లజిల్లా, రేపల్లె గ్రామంలోని యిసుకపల్లి ఏరియాలో య. 0.72 సెంట్ల ఖాళీ నివేశన స్థలం కలదు. సదరు స్థలంకు సంబంధించిన ఒరిజినల్ పాత లింక్ డాక్యుమెంట్ అనగా డాక్యుమెంట్ నెం. 2739/1956 ఆర్.ఎస్.నెం. 21/2 య. 0.72 సెంట్లకు సంబంధించిన డాక్యుమెంట్లను నా క్లయింట్ యాక్సెస్‌బ్యాంక్‌లో లోను తీసుకొనుటకుగాను అవనిగడ్డలో బస్టాండ్ దగ్గరలో జిరాక్స్‌షాపు వద్దకు వెళ్ళి జిరాక్స్ తీసుకొనుటకు సదరు డాక్యుమెంట్స్ చూసుకొనగా సదరు డాక్యుమెంట్స్ మాత్రమే దారిలో ఎక్కడో జారిపోయి వున్నవి. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో లేదా అపహరించినచో ఆ డాక్యుమెంట్ తెచ్చి ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు. అందుకు ప్రతిఫలంగా మీకు తగిన పారితోషికం ఇప్పించగల వారమని ఈ పత్రికాముఖంగా తెలియజేయుచున్నాము.

ఇట్లు
ఇమ్మడిశెట్టి సుబ్బారావు, బి.ఎ, ఎల్ఎల్.బి.,
అవనిగడ్డ, **న్యాయవాది, అవనిగడ్డ**
ది.22-4-2024.

In the Court of the Hon□ble VIIth Addl. District Judge at Eluru

M.V.O.P. No. 614/2022

Between:

Bodapati Nagamani & Others ***...Petitioners***

AND

Vasabathula Mathayya & Others ***...Respondents***

R-1: Vasabathula Mathayya, S/o. Mheemayya, Hindu, Male, aged 30 years, Driver of Motor Cycle bearing No: AP 16 CN 9967, R/o. H.No. 16-49, Suryaraopeta, Nandigama, Krishna District.

R-2: Puppala Konda, S/o. Siva narayana, Hindu, Male, aged not known, Owner of Motor Cycle bearing No. AP 16 CN 9967, R/o. H.No. 2-75, Main Road, Pedana, Krishna District.

మీరు పై తెలిపిన M.V.O.P. 614/22 లో పై తెలిపిన 1వ మరియు 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన VIIth Addl. డిస్ట్రిక్ట్ జడ్జి, ఏలూరు వారి కోర్టు యొక్క ఉత్తరువు ప్రకారం మీకు **మే, 27వ తేదీ 2024వ సం॥రం ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలమగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 27-05-2024

TALLURI MADHU, Advocate
Eluru, Cell: 9494417090

గుడివాడ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-గుడివాడ : పదో తరగతి పరీక్షలలో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రభంజనం కొనసాగిందని పరీక్షలు రాసిన 929 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై నూటికి నూరుశాతం విజయ కేతనం ఎగరవేసినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 929 మందిలో అత్యధిక మార్కులు కె.రాహుల్ 595, టి.బాలహాసిని 592, జి.సాయిసత్యారామ్ శరవణ్‌లు 590 మార్కులు సాధించినట్లు తెలిపారు.

త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రభంజనం కొనసాగిందని పరీక్షలు రాసిన 76 మందిలో 68 మంది ప్రథమ శ్రేణి, 5గురు ద్వితీయశ్రేణిలో ముగ్గురు తృతీయ శ్రేణిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు అబ్దుల్ షుమైజ్‌కు 586, జి.లిఖితకు 581, జి.వెంకటఅజయ్‌కు 582, వి.మోహన్‌వెంకటసాయికు 576, ఆర్.యశశ్రీకు 573, సాధించినట్లు ఆయన తెలిపారు.

వికాస్ రెయిన్‌బో స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ పుట్టి రామచంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి కె.వైష్ణవి 552 ప్రథమ శ్రేణి మార్కులు సాధించి పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

విద్యావికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విజయ దుందుభిని కొనసాగిందని పరీక్షలు రాసిన నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పాఠశాల డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు 574లతో మహ్మమద్ హుస్సేన్, 572 మార్కులతో చెన్ను వైష్ణవి, 571 మార్కులతో పెద్దిబోయిన గీతికలు సాధించినట్లు ఆయన తెలిపారు.

విద్యాలయ పబ్లిక్ స్కూల్ నూరు శాతం ఫలితాలు సాధించిందని విద్యాలయ డైరెక్టర్ బొప్పన వెంకట విజయభాస్కర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాజరైన 95 మందిలో 28 మందికి 500పైబడి మార్కులు, 83 మంది ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించటం గర్వకారణమన్నారు. విద్యార్థిని మాటూరు కావ్యశ్రీ 573 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థాయిలో నిలిచిందని తెలిపారు.

చల్లపల్లిలో 96 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలంలో మొత్తం 876 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షకు హాజరుకాగా వారిలో 838 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. గవర్నమెంట్ పాఠశాలలకు సంబంధించి 373 మంది విద్యార్థులకు 337 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 503 మందికి 501 మంది ఉత్తీర్ణులై 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ చల్లపల్లి రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఆర్.అంకిత 575 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్.షహనాజ్ బేగం 566 మార్కులు సాధించారు. ఎన్టీఆర్ ఉన్నత పాఠశాల పాగోలు చెందిన కె.భావజ్ఞ సాయి 597 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులకు మండల పరిషత్ అభివద్ధి అధికారిణి యస్.నాగలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి-1, 2 జి.యస్.బి.గోపాల్, పరిసే వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. స్థానిక శ్రీ విజయ అకాడమీ విద్యార్థిని వి.సుసన్నా వెస్లీ 592 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అభినందించారు.

'ఎస్‌సిల ఎదుగుదలతోనే దళితవాడల అభివృద్ధి'

ప్రజాశక్తి-చల్లపల్లి: ఎస్సీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే వైసిపితోనే సాధ్యమని దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని పాగోలు ఎస్‌సి కాలనీలో ఆదివారం రాత్రి జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే దళితవాడల అభివద్ధి సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎస్సీలకు రాజకీయంగా, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబును, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు, సిహెచ్.సుధీర్ కుమార్, కుంపటి కృష్ణారావు, కనుమూరి శ్రీను, కొక్కిలిగడ్డ శ్రీమను, మునిపల్లి ఆశీర్వాదం, చిలమూరి పరంజ్యోతి, కొడాలి శేషయ్య పాల్గొన్నారు.

బిజెపికి మాదాసు రాజీనామా

ప్రజాశక్తి-గుడివాడ : బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసు సత్యనాయణ రాజీనామా చేసినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాజీనామా పత్రాలను పట్టణాధ్యక్షుడు యర్రబోతు అర్జున్‌కు అందజేయడం జరిగిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్లే తాను బిజెపికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

మైనార్టీ సెల్ ఉపాధ్యక్షునిగా జాన్‌బెన్నీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన తనను సిఎం జగన్ ఆదేశాల ప్రకారం నియమించినట్లు జాన్ బెన్నీ లింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరవు (నాని) చొరవ వల్ల తనకు ఈ పదవి వచ్చినట్లు చెప్పారు. ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

గుడ్లవల్లేరులో 373 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి పదో తరగతి పరీక్షలకు మొత్తం 460 మంది విద్యార్థులు హాజరుకాగా 373 మంది ఉత్తీర్ణ అయినట్లు ఎంఈఓ-1, 2 జగన్మోహనరావు, గోపాలరావు తెలిపారు. కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి పెనుమూడి మను బాలాజీ 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం పొందినట్లు తెలిపారు. డోకిపర్రు ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని ఏ ఫరీదా 573 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విన్నకోట విద్యార్థిని ఆస్మా బేగం 555 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ప్రైవేటు పాఠశాలల్లో గుడ్లవల్లేరు ఏఏఎన్ అండ్ వివిఆర్ఎస్ఆర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సంపాదించారు.

బాలాజీ

తన్మయి

శ్రీవిద్య

శ్రీలక్ష్మి

కృష్ణతేజస్

'కొమ్మారెడ్డి' విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-బంటుమిల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. శ్రీవిద్య 591, లక్ష్మి 586, కృష్ణతేజస్ 586, సుబ్రహ్మణ్య 585 మార్కులు సాధించినట్ల చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, హెచ్‌ఎం ఎన్.శ్రీనివాసరావు అభినందించారు. స్థానిక సెయింట్ జాన్స్ విద్యార్థులు రికార్డ్ స్థాయిలో మార్కులు సాధించారని స్కూల్ డైరెక్టర్ సాబుజాన్, స్కూల్ హెడ్మిస్ట్రెస్ జాన్సీ తెలిపారు. బత్తుల కాంతిశ్రీ 588, నాగన బోయిన జస్వంత్ 582, కొల్లా జ్ఞానలక్ష్మి నికిత 579 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గుడివాడ

ఎమ్మెల్యే కొడాలి నానికి చెందిన బిసి, ఎస్సీ నాయకులు టిడిపిలో చేరి వైసీపికి బిగ్ షాక్ ఇచ్చారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజావేదికలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో వైసీపీ గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు దారం నరసింహారావు, వైసిపి ఎస్సీ నాయకుడు కాటూరి జాన్‌శామ్యూల్, బిసి నాయకుడు కర్నాటి రాంబాబులకు మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వెంకటాద్రికి నివాళి

ప్రజాశక్తి గుడ్లవల్లేరు: గుడివాడ మార్కెట్ చైర్మన్, గుడ్లవల్లేరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు కొసరాజు వెంకటాద్రి చౌదరి 6వ వర్ధంతి సందర్భంగా కొసరాజు వెంకటాద్రి చౌదరి సేవా సమితి ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులో డాక్టర్ బాబు విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరావు, కొడాలి రామరాజు, కొసరాజు బాపయ్య చౌదరి, శాయన పుష్పావతి, జంగ మోహనరావు, ఈడే మోహన్, వల్లభనేని వెంకటరావు, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్ కాటూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని కవుతరం గ్రామపంచాయతీ కుళాయిలద్వారా అందించాల్సిన తాగునీరు గత రెండు రోజులుగా సరఫరా కావడం లేదు. దీనికి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న కవుతరం ఒకటో వార్డు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. గ్రామ కార్యదర్శి ఉమామహేశ్వరరావు ని తాగునీరు ఎప్పుడు అందిస్తారని వివరణ కోరగా మోటర్ రిపేరు వచ్చిందని దానికి కారణంగా నీరు సరఫరా చేయలేక పోయామని అన్నారు. గురువారానికి నీటి సరఫరాను అందిస్తామని అన్నారు. గురువారానికి స్వచ్ఛమైన ఫిల్టర్ చేసిన తాగునీటిని అందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

'పది'లో ప్రభుత్వ పాఠశాలల విజయకేతనం

ప్రజాశక్తి-గన్నవరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో గన్నవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారు. గన్నవరం బాలికోన్నత పాఠశాలలో 76 శాతం ఫలితాలు వచ్చాయి. కె.వర్షిత 584 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అబ్దుల్ సాదియా 583, కే.కీర్తన 574, కే భావన 566 మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థులుగా గుర్తింపు పొందారు. దావాజీ గూడెం జిల్లా పరిషత్ హై స్కూలు 59 శాతం ఫలితాలు సాధించింది. జంపన నరసింహారావు 503 మార్కులు పొందాడు. గొల్లనపల్లి జిల్లా పరిషత్ హై స్కూలు 76 శాతం ఫలితాలు సాధించింది. బాలస్వామి 523 మార్కులు పొంది పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. సూరంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 54 శాతం ఫలితాలు సాధించగా, 501 మార్కులతో షేక్ ఆఫ్టీన్ మొదటి స్థానంలో ఉన్నాడు. ముస్తాబాద్ హైస్కూల్లో 89 శాతం ఫలితాలు సాధించగా, పి.అనిల్ కుమార్ 549 మార్కులు సాధించాడు. కేసరపల్లి జిల్లా పరిషత్ హైస్కూలు 70 శాతం ఫలితాలు సాధించింది. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల 76 శాతం ఫలితాలు సాధించగా బేతపూడి హేమంత్ కుమార్ 551 మార్కులతో మొదటి స్థానంలో ఉన్నాడు. మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

వర్షిత

సాదియా

కీర్తన

సిపిఎం నాయకులు ఎల్లయ్య మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: సిపిఎం నాయకులు గిద్దల ఎల్లయ్య (58) గుండెపోటుతో ఆదివారం రాత్రి చెందారు. ఎల్లయ్య ఉయ్యూరు పట్టణం ఐదో వార్డు శాఖ సిపిఎం సభ్యునిగా కొనసాగుతున్నారు. ఎల్లారావుకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం కుమారుడిని కోల్పోయారు. భార్య తారమ్మ ఉయ్యూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్నారు. సోమవారం ఎల్లయ్య భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం, పట్టణ కార్యదర్శి బి రాజేష్, పట్టణ కమిటీ సభ్యులు నిమ్మది గోపాల్, బి.కీర్తి, ఎస్‌కె ఇస్మాయిల్, ఎన్ ప్రశాంతి, నాగమణి, చింతయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
23 ఏప్రిల్ 2024

ఎన్నికల ఫిర్యాదులపై సెల్ ఏర్పాటు : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో అక్రమ నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టే ఉచిత వస్తువుల పంపిణీ, ఇతరత్రా ఎన్నికల నేరాలను అరికట్టేందుకు, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా పర్యవేక్షణలో ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ నగరంలోని కమాండ్ కంట్రోల్‌లో రాష్ట్రవ్యాప్త సెంట్రల్ కంప్లైంట్స్ సెల్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని శాంతిభద్రతలకు సంబంధించిన, అక్రమ నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టే ఉచిత వస్తువుల పంపిణీ, ఇతరత్రా ఎన్నికల నేరాలకు సంబంధించిన, పోలీసులు స్పందించదగిన ఎలాంటి సమాచారమైనా నిరంతరం పనిచేసే ఈ క్రింది తెలిపిన టోల్ ఫ్రీ నెంబరుకు తెలపాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ : 1800-425-5049కు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఎన్నికల నిర్వహణకు పోలీస్ వారితో సహకరించాలని కోరారు.

కవి గళం

ఓటు 'బాధ్యత - ఆయుధం'

ఓటెయ్య ఎల్దాంర ఓరన్నా !
బేబేగ తెమలవే ఓలమ్మీ !

నోట్లుకై ఓటేసే రోజు లెళ్లాయి
బెదిరింపు బేరాలు చెల్లాయి
పేరంటపు పిలుపులు పాతబడ్డాయి
మనిపూసి మారేడు మోసపూ మాటలు
సాగవింకని చెపుదాము సాగిరారండి

తాగుడూ-జూదాల తరాజులూ మనకొద్దు
రౌడీలు - గూండాల రాజ్యమే అసలొద్దు
మేకవన్నె పులుల ఎంచనే ఎంచొద్దు
పిల్లపాపలు చల్లగుండాలి యంటే
మనకోసమె మనమెళ్లి ఓటేసి వద్దాము

అందరం కలిసుంటె 'ఊరు' ఔతాది
వాడంత ఒకటేతె పిడికిలౌతాది
ఊరు వాడ మేలు తనమేలుగా ఎంచి
మన బాగు కోరేటి వాడె మనవాడు
ఆ-మనవానికే ఓటేసి మారాజునీ చేద్దాము
మనమంత కలసి - జనమంత కలసి

ఓటంటే మన బాధ్యత
తీర్చిదిద్దేను మన భవిత
ఓటంటే మన ఆయుధం
ఓటేర మన చేతి అంకుశం
సమర్ధులకె ఓటేసి
సాగనంపుము ధూర్తులన్

\- కోనేరు కల్పన

రేపు కాంగ్రెస్ అభ్యర్థి అందే నామినేషన్

ప్రజాశక్తి-చల్లపల్లి: ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి అందే శ్రీరామమూర్తి అన్నారు. చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో గల సిపిఐ సీనియర్ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు నివాసంలో సోమవారం ఆయన మాట్లాడారు. సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తనకు పూర్తిగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. అనుభవం ఉన్న పార్టీలతో పొత్తు తన విజయానికి మరింత సులువవుతుందని చెప్పారు. ఈ నెల 24వ తేదీ బుధవారం స్వగ్రామమైన వేకనూరు గ్రామం నుంచి ఉదయం ఎనిమిది గంటలకు ర్యాలీగా బయల్దేరి అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాల నుంచి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఇండియా వేదిక ఏర్పాటైందన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ రామారావు, హనుమాన్ల సురేంద్రనాథ్ బెనర్జీ, మల్లుపెద్ది రత్నకుమారి, అందే లెనిన్, ఎల్‌ఎస్‌ఆర్ వర్మ, మేకా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు మంత్రులను అందించిన బందరు





రవీంద్ర



నడకుదిటి



నాని

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి: బ్రిటీషు కాలం నుండి ప్రపంచ స్థాయిలో పేరున్న మచిలీపట్నం (బందరు) నగరానికి ఎంతో ఘన చరిత్ర ఉంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బందరు లడ్డు ఈ పట్టణానికి చెందింది. అలాగే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా చిలకలపూడి రోల్డ్‌గోల్డ్ పరిశ్రమ ప్రపంచస్థాయి వ్యాపారంలో పేరుగాంచింది. అలాగే అక్వా ఉత్పత్తి, ఎగుమతుల్లో ప్రపంచస్థాయి గుర్తింపు పొందింది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీషు పాలకులు బందరు ఓడరేవు నుండి ఎగుమతులు, దిగుమతులు సాగించారు. ప్రపంచస్థాయి కీర్తిప్రతిష్టలు గడించిన బందరు రాజకీయాలు కూడా ఆసక్తికరంగా ఉంటాయి.

మంత్రులుగా ఐదుగురు బాధ్యతలు

బందరు నియోజవర్గం నుండి ఇప్పటి వరకు ఐదుగురు మంత్రులుగా పనిచేశారు. పేర్ని కృష్ణమూర్తి, వడ్డి రంగారావు, నడకుదిటి నరసింహారావు, కొల్లు రవీంద్ర, పేర్ని వెంకట్రామయ్య మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు జరిగాయి. మంత్రులుగా పనిచేసిన వారిలో వడ్డి రంగారావు, నడకుదిటి నరసింహారావు, కొల్లు రవీంద్ర టిడిపి నుండి ప్రాతినిధ్యం వహించారు. పేర్ని కష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రిగా పనిచేశారు. అలాగే కృష్ణమూర్తి తనయుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) వైసిపి నుండి మంత్రిగా పనిచేశారు. వెంకట్రామయ్య మూడుసార్లు గెలుపొందారు. ఆయన గతంలో ప్రభుత్వ విప్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. పెదశింగు లక్ష్మణరావు వరుసగా మూడుసార్లు గెలుపొందగా, పేర్ని వెంకట్రామయ్య వరుసగా రెండుసార్లు, ఆ తర్వాత మధ్యలో ఒక దఫా ఓటమి అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో మరోసారి సాధించారు. బందరు నియోజకవర్గంలో పార్టీల ప్రభావం కంటే కూడా అభ్యర్థుల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని గతంలో జరిగిన ఎన్నికల సరళిని బట్టి తెలుస్తుంది. సిపిఐ, జనతా పార్టీ, స్వతంత్ర్య అభ్యర్థులు ఒక్కోసారి గెలుపొందగా, ఏడుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఆరుసార్లు టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. ఒకసారి వైసిపి అభ్యర్థి విజయం సాధించారు.

బందరు అసెంబ్లీ నియోజకవర్గానికి తొలిసారిగా 1952లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గుండాబత్తుల ఆంజనేయులు విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆర్.ఎ.రామయ్యపై ఆయన గెలుపొందారు. 1956లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కె.వి.రమణయ్య... కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఎం.ఎస్.రావుపై విజయం సాధించారు. 1959లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్.ఎ.రామయ్య, స్వతంత్ర అభ్యర్థి పి.ఎస్.రావుపై పోటీచేసి విజయం సాధించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన పెదశింగు లక్ష్మణరావు... కాంగ్రెస్ అభ్యర్థి ఆర్.ఎ.రామయ్యపై విజయం సాధించారు. 1967లో స్వతంత్ర అభ్యర్తి ఎస్. వేణుగోపాలరావుపై, 1972లో స్వతంత్ర అభ్యర్థి పి.కె.కష్ణమూర్తిపై పెదశింగు లక్ష్మణరావు వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థిగా వడ్డి రంగారావు బరిలోకి దిగి కాంగ్రెస్ అభ్యర్థి చిలంకుర్తి వీరాస్వామి (అంబులు)పై గెలుపొందారు. తెలుగుదేశం ఆవిర్భావం అనంతరం 1983లో జరిగిన తొలి ఎన్నికల్లో న్యాయవాది బొర్రా వెంకటస్వామి టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగి, మరో న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్ని కష్ణమూర్తిపై విజయం సాధించారు. అనంతరం అనారోగ్య కారణాలతో వెంకటస్వామి మతిచెందడంతో 1984లో ఉపఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో వడ్డీ రంగారావు టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగి కాంగ్రెస్ అభ్యర్థి చిలంకుర్తి వీరాస్వామిపై విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో వడ్డి రంగారావు టిడిపి అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి తిరుమాని మంగతాయారుపై విజయం సాధించారు. అనంతరం ఆయన ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఇక 1989లో జరిగిన ఎన్నికల్లో మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న పేర్ని కష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగి టిడిపి అభ్యర్థి నడకుదిటి నరసింహారావుపై విజయం సాధించి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. అనంతరం 1994లో జరిగిన ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని వధ్యపట్టవానిపాలెం గ్రామానికి చెందిన అంబటి బ్రాహ్మణయ్య టిడిపి అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్ని కష్ణమూర్తిపై విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా నడకుదిటి నరసింహారావు పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్ని వెంకట్రామయ్యపై విజయం సాధించారు. అనంతరం చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు. ఇక 2004లో జరిగిన ఎన్నికల్లో పేర్ని వెంకట్రామయ్య (నాని) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి టిడిపి అభ్యర్థి నడకుదిటి నరసింహారావుపై విజయం సాధించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో వెంకట్రామయ్య తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. అప్పుడు త్రిముఖ పోటీ జరిగింది. టిడిపి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర, ప్రజారాజ్యం పార్టీ నుండి బూరగడ్డ వేదవ్యాస బరిలోకి దిగారు. పేర్ని వెంకట్రామయ్య 18 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర బరిలోకి దిగి అభ్యర్థి పేర్ని వెంకట్రామయ్యపై విజయం సాధించి చంద్రబాబు మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర, వైసిపి అభ్యర్థిగా పేర్ని వెంకట్రామయ్య, జనసేన పార్టీ అభ్యర్థిగా బండి రామకష్ణ పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పేర్ని వెంకట్రామయ్య, టిడిపి అభ్యర్థి కొల్లు రవీంద్రపై విజయం సాధించారు. 2024లో జరుగుతున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా వెంకట్రామయ్య కుమారుడు పేర్ని కృష్ణమూర్తి, టిడిపి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ మతీన్ పోటీ చేస్తున్నారు.

బిజెపికి ఊడిగం చేసే పార్టీలను తిరస్కరించండి

- పిఎన్ఎం రాష్ట్ర నాయకులు రంగారెడ్డి
- నున్నలో సిపిఎం గన్నవరం అభ్యర్థి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి, దానికి ఊడిగం చేస్తున్న పార్టీలను ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించాలని గెలిపించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు జి.వి.రంగారెడ్డి పిలుపునిచ్చారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ విభజన హామీలు, ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం ఇండియా వేదిక అభ్యర్థులు అధికారం చేపడితేనే సాధ్యమవుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ఏపీకి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నిరుద్యోగం పెరిగిందని, ప్రజల ఆకలి బాధలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఎన్నికల్లో ఓడించాలన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందన్నారు. మోదీకి ప్రయోజనం చేకూర్చే విధంగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు ఘోరంగా విఫలమయ్యారని చెప్పారు. సిపిఎం గన్నవరం అభ్యర్థికి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై, మచిలీపట్నం ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి గొల్లు కృష్ణకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎర్రజెండాకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలన్నారు. గామాల్లో సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ అందరికీ న్యాయం చేస్తానని సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం నాయకులు మాతంగి ఆంజనేయులు, జి.చిన్నవెంకటరెడ్డి, సట్టు శ్రీనివాసరావు, దుర్గారావు, పోలారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, ఎం.కోటేశ్వరరావు, ఎం.సురేష్, కళ్లం అరుణ్, జి.సత్యనారాయణరెడ్డి, జి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నున్న గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

మధురానగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాబూరావు

ప్రజల దృష్టిని మళ్లించేందుకు మత విద్వేషాలు

సిపిఎం 'సెంట్రల్' అభ్యర్థి బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తుందని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు విమర్శించారు. ఓట్ల కోసం, అధికారం కోసం అన్ని విలువలను మోడీ గాలికి వదిలేశారని ఆయన దుయ్యబట్టారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 29, 31 డివిజన్ల పరిధిలోని మధురానగర్, నేతాజీ కాలనీ, కొబ్బరి తోట, సాయిబాబా కాలనీ, ముత్యాలంపాడు తదితర ప్రాంతాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార రథంపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ బాబూరావు, కాంగ్రెస్, సిపిఐ, ఇతర లౌకిక పక్షాలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ హిందువుల ఆస్తులను ముస్లిములకు కట్టబెడతారంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సహజ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని అన్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులని తేడా లేకుండా అన్ని మతాలకు సంబంధించిన పేద, మధ్యతరగతి ప్రజలను పన్నులు, ధరల భారాలతో పీల్చి పిప్పి చేస్తూ ఆ సొమ్మును కార్పొరేట్లకు రాయితీల రూపంలో కట్టబెట్టి దాసోహం అంటున్నారని అన్నారు. దేశ ఐక్యతను రక్షించాల్సిన ప్రధాని ప్రజల మధ్య చిచ్చు రేపడానికి ప్రయత్నించడం గర్హనీయమని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడుకోవాలని, దేశ ఐక్యతను పరిరక్షించుకోవాలని, బిజెపిని గద్దె దించాలని అన్నారు. మోడీ వ్యాఖ్యలపై రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నేతలు నోరు విప్పాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏలో భాగస్వాములైన టిడిపి, జనసేన పార్టీలు మోడీ వ్యాఖ్యలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. గత ఐదేళ్లుగా బిజెపి ప్రభుత్వానికి మద్దతునిస్తున్న వైసిపి, జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే మోడీ వ్యాఖ్యలను ఖండించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజలు బిజెపికి, బిజెపితో పొత్తులో ఉన్న టిడిపి, జనసేనకు, తొత్తుగా మారిన వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులను బలపరచాలని కోరారు. సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కెవి భాస్కరావు మాట్లాడుతూ సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావును గెలిపించాలని కోరారు. ప్రజల కోసం నిరంతరం పని చేసే బాబురావును గెలిపించినట్లయితే అసెంబ్లీలో ప్రజల వాణిని వినిపిస్తారని అన్నారు. ఇప్పటి వరకు సెంట్రల్ నియోజకవర్గంలో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోటా కళ్యాణ్, నాయకులు టి ప్రవీణ్, ఎన్‌సిహెచ్ సుప్రజ, కృష్ణమూర్తి, టి ప్రవీణ్, షకీల, ఆషా, మూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారంలో నిర్లక్ష్యం

- బాధితులకు అండగా సిపిఎం పోరాటాలు
- గన్నవరం నియోజకవర్గంలో ఎంతో మంది బాధిత రైతులకు న్యాయం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పారిశ్రామిక మౌలిక అవసరాలకు సేకరించిన భూములకు రైతులకు తగిన పరిహారం చెల్లించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. భూములు తీసుకోవడంపై చూపుతున్న శ్రద్ధ నిర్వాసితులను ఆదుకోవడంపై చూపడం లేదు. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో భూముల నిర్వాసితులకు అండగా సిపిఎం అనేక పోరాటాలను నిర్వహించింది. మెరుగైన పరిహారం ఇప్పించింది.

రాష్ట్ర విభజన అనంతరం దశాబ్దకాలంలో పారిశ్రామిక పార్కులు, విమానాశ్రయ విస్తరణ, ప్రభుత్వ సంస్థల ఏర్పాటు, పోలవరం కాల్వ తవ్వకాలకు గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక విస్తీర్ణంలో ప్రభుత్వాలు భూములు సేకరించాయి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎపిఐఐసి) వారు బాపులపాడు మండలం మల్లవల్లిలో మోడల్ పారిశ్రామికవాడ నిర్మాణానికి 600 మంది రైతులు సాగు చేసుకుంటున్న 1462 ఎకరాలు భూములను సేకరించారు. ఈ భూములను కోల్పోతున్న రైతులకు తొలుత ఎకరాకు రూ.2 లక్షలు మాత్రమే పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలోనే నిర్వాసితులకు అండగా సిపిఎం నిలిచింది. భూములు కోల్పోయిన రైతులకు, ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలనే డిమాండ్‌తో ఆందోళనలు నిర్వహించింది. పోరాటాలు, ఆందోళనల ఫలితంగా నిర్వాసితులకు ప్రభుత్వం ఎకరాకు రూ.7 లక్షల వరకు పరిహారం ఇచ్చింది. తెల్లరేషన్ కార్డు ఉన్న వ్యవసాయ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ప్రభుత్వం అందించింది. ఇక్కడ భూములు కోల్పోయిన మరో 160 మందికి పరిహారం ఇవ్వాల్సి ఉంది. వీరికి పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఎపిఐఐసి వారు గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో కూడా 30 ఎకరాలు సేకరించారు. ప్రభుత్వం కొండపోరంబోకు భూములకు పరిహారం ఇవ్వబోమని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. పేద రైతులకు సిపిఎం అండగా నిలిచింది. 40 రోజులపాటు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించింది. ప్రభుత్వం దిగివచ్చి ఎకరాకు రూ.28 లక్షల చొప్పున 50 మంది రైతులకు పరిహారం అందించింది. గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఏర్పాటుకు 40 ఎకరాల వరకు భూ సేకరణ చేశారు. ఈ భూములకు పరిహారం కోసం నాలుగు నెలలపాటు సుదీర్ఘపోరాటం జరిగింది. దీంతో ప్రభుత్వం ఎకరాకు రూ.25 లక్షలు పరిహారం, మామిడి చెట్టు పట్టాలున్న భూములకు ఒక్కో మామిడి చెట్టుకు లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించింది. పోలవరం కాల్వ తవ్వకంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు సిపిఎం అండగా నిలిచి 200 మంది రైతులకు పరిహారం ఇప్పించింది. విమానాశ్రయం విస్తరణకు బుద్ధవరం, దావాజీగూడెం, అల్లాపురం గ్రామాల్లో ప్రభుత్వం 750 ఎకరాలు సేకరించింది. భూములు కోల్పోయిన రైతులకు సిపిఎం అండగా ఉంది. బాధితులకు ల్యాండ్ పూలింగ్‌లో మెరుగైన ప్యాకేజీ అందేలా చేసింది. దావాజీగూడెంలో 78 దళిత కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీపై ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ పోరాటాల్లో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు కీలకభూమిక నిర్వహించారు.

కృష్ణాలో 31 నామినేషన్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో నామినేషన్ల స్వీకరణ నాలుగవ రోజు మొత్తం 31 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డికె.బాలాజీ తెలిపారు. మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి సింహాద్రి చంద్రశేఖర రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, గూడవల్లి వెంకట కేదారేశ్వర రావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, దేవమణి దేవరపల్లి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారు. సోమవారం మొత్తం ముగ్గురు అభ్యర్థులు బందరు పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారన్నారు. అలాగే అసెంబ్లీ స్థానాలకు సంబంధించి గన్నవరం అసెంబ్లీ స్థానానికి కలపర్తి భాస్కరరావు, జై భీమ్రావు భారత్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, కొర్రపోలు శ్రీనివాసరావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారు.గుడివాడ అసెంబ్లీ స్థానానికి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 2 సెట్ల నామినేషన్లు, కొడాలి నాగేశ్వరరావు చిన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 2 సెట్ల నామినేషన్లు, నల్లగంచు వెంకట రాంబాబు, జాతీయ జనసేన పార్టీ తరపున ఒక నామినేషన్, రేమల్లి నీలకాంత్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, రాము వెనిగండ్ల, టిడిపి తరపున ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. హేమంత్ కుమార్ అల్లూరి, జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ వేశారు. అలాగే పెడన అసెంబ్లీ స్థానానికి జమదగ్ని రాజులపాటి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సేనాపతి గోపి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సొంటి నాగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, కాగిత కష్ణ ప్రసాద్, టిడిపి తరపున ఒక సెట్, కాగిత శిరీష టిడిపి తరపున ఒక సెట్ నామినేషన్, పత్రాలను దాఖలు చేశారు. ఈడే కాశీ విశ్వేశ్వరరావు బహుజన్ సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ వేశారు. మచిలీపట్నం అసెంబ్లీ స్థానానికి పేర్ని వాకా సాయి కష్ణ మూర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, సౌదాడ బాలాజీ, బహుజన సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, చితపల్లి మనోహర్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, కోన నాగార్జున, భారత చైతన్య యువజన పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అవనిగడ్డ అసెంబ్లీ స్థానానికి బుద్ధ ప్రసాద్ మండలి జనసేన పార్టీ తరపున 2 సెట్ల నామినేషన్లు వేశారు. పామర్రు అసెంబ్లీ స్థానానికి అనిల్ కుమార్ కైలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, జ్ఞానమణి కైలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్, బాబు రాజేంద్రప్రసాద్ రాయవరపు, బహుజన సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ వేశారు. పెనమలూరు అసెంబ్లీ స్థానానికి పచ్చిపాల కనక దుర్గారావు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, రాము గోగం స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సోము మహేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆయ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

పెడనలో నామినేషన్ పత్రాలు ఇస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు

కొడాలి, వెనిగండ్ల నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-గుడివాడ: సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో గుడివాడ వైసిపి అభ్యర్థిగా కొడాలి శ్రీవెంకటేశ్వరావు(నాని), తన సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, బూసి ప్రకాష్, పాలేటి చంటిలతో ఒక సెట్టు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారిణి పి పద్మావతికి నామినేషన్ పత్రాలను అందజేశారు. గుడివాడ నియోజకవర్గ అసెంబ్లీకి టిడిపి అభ్యర్థిగా వెనిగండ్ల రాము తన నామినేషన్ పత్రాలను ఆయన సతీమణి వెనిగండ్ల సుఖదా సోమవారం ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఎన్నికల అధికారిణి పి పద్మావతికి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము తరుపున ఆయన భార్య సుఖదా, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావ నామినేషన్ పత్రాలను అందజేశారు. **పెడన:** పలు పార్టీల నాయకుల నామినేషన్ ప్రక్రియ కోలాహలంతో తాసిల్దార్ కార్యాలయం సోమవారం కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా సొంటి నాగరాజు, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, రాజులపాటి జమదగ్ని ఇండిపెండెంట్, ఈడే కాశీ విశ్వేశ్వరరావు బహుజన సమాజ్‌వాది పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి వెంకట రామయ్య నామినేషన్ పత్రాలను స్వీకరించారు. **అవనిగడ్డ :** జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం నామినేషన్ వేశారు. బుద్ధ ప్రసాద్ ఆయన సతీమణి విజయలక్ష్మితో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు చేశారు. రమేష్ బాబు తనయుడు వికాస్ బాబు చంద్రశేఖర్ తనయుడు రామ్ చరణ్ లతో కలిసి ప్రజలకు అభివాదం చేసుకుంటూ నామినేషన్ వేసేందుకు వెళ్లారు. **గన్నవరం:** గన్నవరంలో బిజెపి రెబల్ ఎంఎల్ఎ అభ్యర్థిగా బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు కొర్రపోలు శ్రీనివాసరావు సోమవారం నామినేషన్ వేశారు. ఇద్దరు ప్రతిపాదలతో నామినేషన్ పత్రాలను ఆర్వో గీతాంజలి శర్మకు అందజేశారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ కి కలపర్తి భాస్కరరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా (బిజెపి) కె.శ్రీనివాసరావు నామినేషన్ వేశారు.

తిరువూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తిరువూరు జిల్లా పరి షత్ బాలికో న్నత పాఠశాల విద్యార్థినులు 129 మందికి గానూ 111 మంది పాసై 86 శాతం ఉత్తీర్ణత సాధించిననట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఎస్ఎన్ రాజు తెలిపారు. బీమాల చరిష్మా 552 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం, బక్కా నవ్యశ్రీ 551 మార్కులతో ద్వితీయ స్థానం సంపాదించగా 500 మార్కులుపైగా ఎనిమిది మంది విద్యార్థులు సాధించారనీ వెల్లడించారు. తెలుగు 99, ఇంగ్లీష్ 99, సైన్స్ 99, సోషల్ 99, హిందీ 89, గణితం 98 అత్యధిక మార్కులను సబ్జెక్టు వారీగా తమ విద్యార్థినులు సాధించటమే కాకుండా ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

గానుగపాడు విద్యార్థుల 100 శాతం ప్రతిభ

పది ఫలితాల్లో మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చి నూరు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి తెలిపారు. మొత్తం 14 మంది పరీక్షకు హాజరుకాగా అందరూ పాస్ అవడమే కాకుండా మోదుగు శ్రీజ 551, మేకల విద్య 536 మార్కులు సాధించడం అభినందనీయమన్నారు.

టిల్ బ్రైన్స్‌లో నూరు శాతం ఫలితాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని లిటిల్ బ్రైన్స్ స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్, విద్యావేత్త ఫణి ప్రసాద్ ముక్తేవి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. తమ పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు హాజరుకగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జి.లక్ష్మి రామ్ 583 మార్కులు, 14 మంది 500 మార్కులకు పైగా సాధించినట్లు తెలిపారు.

మండలంలో 71 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మైలవరం : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బాలు సోమవారం తెలిపారు. మొత్తం 557 మంది పరీక్షలు రాయిగా 394 మంది పాస్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 83 శాతం పాసయ్యారన్నారు. 448 మంది పరీక్ష రాయిగా 438 మంది ఉత్తీర్ణులైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఎవిఆర్‌పిఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో నందిగామ ఎవిఆర్ పిఎం పాఠశాల మంచి ప్రతిభ కనబరచారని పాఠశాల కరెస్పాండెంట్ ఎ.జానకీ దేవి, ప్రధానోపాధ్యాయులు ఎ.దుర్గా భవానీ పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఎస్.హర్షిత సాయి 583 మార్కులు, ఎస్.లోకేశ్వరీ 579 మార్కులు, ఎస్ జ్యోతిక 577 మార్కులు సాదించి నందిగామ టాప్‌గా నిలిచారని తెలిపారు.

శ్రీనిధి టెక్నో స్కూల్ విజయ ఢంకా

ప్రజాశక్తి - తిరువూరు : శ్రీనిధి టెక్నో స్కూల్, విద్యార్థులు విజయఢంకా మోగించి సంచలనం సృష్టించారని ప్రిన్సిపాల్ ఆర్.వెంకటనారాయణ తెలిపారు. 600 మార్కులకు గానూ కొత్తూరు నందిని 592, సుతారి తను శ్రీలక్ష్మి 581 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎం కిషోర్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

సిద్ధార్థ స్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి- తిరువూరు : తిరువూరు సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు మండలంలో ద్వితీయ స్థానం సాధించి విజయ ఢంకాతో సంచలనం సష్టించారని కరస్పాండెంట్ యూ. చక్రపాణి తెలిపారు. 600 మార్కులకు గాను ఎస్ కె.నసీమా 591, కె.మోహన ప్రియ 585 ప్రథమ, ద్వితీయ స్థానం పొందారని సబ్జెక్ట్ వారీగా 100 మార్కులకు గానూ తెలుగులో 10మంది, లెక్కల్లో 12 మంది, సైన్స్‌లో 10 మంది, సోషల్ లో ఆరుగురు విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ప్రచారం ఉధృతం

ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వవిప్ ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఐదేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు ఎస్‌సి కాలనీలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను తన ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి అందిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతంలో చేయని అభివృద్ధిని తాను చేసి చూపించానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు.

టిడిపి అభ్యర్థి శ్రీరాం ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గరికపాడు, తక్కెళ్ళపాడు, రామచంద్రుని పేట గ్రామాలలో సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ రామ్ రాజగోపాల్, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ద్వారా పేద ప్రజల్లో వెలుగులు రాబోతున్నాయని అన్నారు.ఈ సందర్భంలో తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ధారావత్ శంకర్, దారావత్ వెంకటేశ్వర్లు, వట్టికూటి వెంకటేశ్వర్లు (దేవుడు) వైసిపి నుండి టిడిపిలో చేరారు. మరికొందరు టిడిపిలో చేరారు.

ప్రజలన కలిసిన మైలవరం వైసిపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు

ప్రజాశక్తి - భవానీపురం : జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వివరిస్తూ మైలవరం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సోమవారం గొల్లపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. గొల్లపూడి గ్రామంలోని నేతాజీ నగర్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సర్నాల తిరుపతిరావు ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. సోమవారం సాయంత్రం గొల్లపూడి గ్రామం, నేతాజీ నగర్‌లో మైలవరం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు.

శ్రీరాం తాతయ్య భార్య శ్రీదేవి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి, జనసేన, బిజెపిల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మజి సోమవారం ప్రచారం నిర్వహించారు. 10, 11వ వార్డులు సీతారామపురం బజార్‌లో టిడిపి, జనసేన బిజెపిల మహిళా నాయకులుతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ, తాతయ్యను గెలిపించాలని కోరారు.

జగ్గయ్యపేటలో ప్రచారంలో పాల్గొన్న సామినేని

సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలోని ప్రజా సమస్యలను వైసిపి ప్రజాప్రతినిధులు గాలికొదిలేశారని ఇండియా వేదిక బలపరిచిన పశ్చిమ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం స్థానిక 52వ డివిజన్ కొండ ప్రాంతం మాకినవారి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని జి.కోటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కమ్యూనిస్టు పార్టీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందించిన సేవలను, నియోజకవర్గ అభివద్ధికి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుచేస్తూ, ఈసారి ఎన్నికలలో తమకే ఓటు వేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కొండ ప్రాంతంలో మెట్లు, సైడ్ కాలువలు పాడైపోయాయని, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేసినా పైపులకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

కొనసాగిన నామినేషన్లు

జగ్గయ్యపేట అసెంబ్లీకి 5 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఐదో రోజు సోమవారం జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి 5 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వెంకటేశ్వర్రావు తెలిపారు. వీటిలో స్వతంత్ర అభ్యర్థిగా జొన్నకుటి అహరోను, మేడేపల్లి ఫ్రాన్సిస్, వైసిపి అభ్యర్థిగా సామినేని విమల, స్వతంత్ర అభ్యర్థిగా అయిలపోగు వెంకటేశ్వర్లు, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా కరిసే మధు నామినేషన్ వేసినట్లు ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి సౌమ్య నామినేషన్

నందిగామ : బిజెపి, జనసేన బలపర్చిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని టి.డి.పి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ పట్టణంలో జరిగిన తంగిరాల సౌమ్య నామినేషన్ కార్యక్రమంలో కేశినేని శివ నాథ్ ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి దేవినేని ఉమాతో కలిసి పాల్గొన్నారు. నందిగామ టి.డి.పి పట్టణ పార్టీ కార్యాలయం నుంచి వేలాది మంది కార్యకర్తలతో సోమవారం తంగిరాల సౌమ్య నామినేషన్ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. చైతన్య రథంపై ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ ఆఫీసు నుంచి సీఎం రోడ్డు మీదగా గీతా మందిరం సెంటర్లో గజమాలతో స్వాగతం పలికారు. నామినేషన్ అనంతరం గాంధీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సౌమ్య గెలుపు సాధిస్తారన్నారు.

టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి కొలికపూడి నామినేషన్

ప్రజాశక్తి - తిరువూరు : టిడిపి తిరువూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలి కపూడి శ్రీనివాసరావు సోమవారం వేసిన నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కోలాహలంగా జరిగిం ది. నాలుగు మండలాల నుండి సమీకరించిన ప్రజల తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ బైపాస్ రోడ్డు వినాయకుడి గుడి దగ్గర నుండి మెయిన్ రోడ్డు మీదగా అర్ డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

2 నామినేషన్లు

తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జరనున్న ఎన్ని కల్లో పోటీ చేసేందుకు సోమవారం రెండు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాదవి తెలిపారు. టిడిపి అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాసరావు, జనవాహిని పార్టీ అభ్యర్థిగా బొల్లిపోగు నాగరాజు నామినేషన్ పత్రాలు అందజేసినట్లు చెప్పారు.

పశ్చిమలో ఆరు నామినేషన్లు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం నుండి ఎంఎల్ఏ అభ్యర్థులుగా ఆరుగురు సోమవారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి మోహన్ డి.ప్రసాద్ తాడేపల్లి, వైఎస్ఆర్‌సిపి నుండి రేష్మ మహమ్మద్, బీఎస్పీ నుండి మద్దిరాల వినోద్ కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఇట్టా భవాని, శీరం నాగమల్లేశ్వరరావు, పప్పూరి వెంకట అశోక్ భవానీపురంలోని పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కిరణ్మయికి తమ నామినేషన్లు వేశారు.

మైలవరంలో 5 నామినేషన్లు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గానికి సంబంధించి సోమవారం ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్ను దాఖలు చేసినట్లు మైలవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్ సోమవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి బొర్రా కిరణ్, అక్కల నాగేంద్రప్రసాద్, టిడిపి నుండి వసంత వెంకట కృష్ణ ప్రసాద్, వసంత శిరీష, స్వతంత్ర అభ్యర్థిగా వేములపల్లి పృథ్వి తమ నామినేషన్లను దాఖలు జేసినట్లు ఆయన తెలిపారు.

పెనుగంచిప్రోలు మండలంలో 88 శాతం ఉత్తీర్ణత

పెనుగంచిప్రోలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, ప్రైవేటు పాఠశాలల నుంచి 547 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 482 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 88 శాతం విజయం సాధించారు. సోమవారం విడుదల చేసిన ఫలితాలు ప్రకారం పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 140 మందికి 119 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 85 శాతం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి 13 మందికి 7గురు ఉత్తీర్ణులై 54 శాతం, అనిగండ్ల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 15 మందికి 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 73శాతం, కొల్లికూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 45 మందికి 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 78శాతం, ముండ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 30మందికి 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90శాతం, కొణకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 42 మందికి 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 74శాతం, శనగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 24మందికి 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89శాతంతో విజయం సాధించారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ విద్యార్థులు 114 మందికి 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 98శాతం, అనిగండ్లపాడు శ్రీ చైతన్య పాఠశాల నుండి 39 మందికి 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100 శాతం విజయం సాధించారు. తక్షశిల విశ్వవిద్యాలయం నుండి 40 మందికి 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90శాతం, నవాబు పేట విశ్వ వాణి పాఠశాల నుండి 42 మందికి 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 95% శాతం సాధించారు. మండల స్థాయిలో స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్‌కె మునఫ్ 589 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. పైడిపల్లి అస్మిత 584 మార్కులు, సిహెచ్.నవ్య శ్రీ 583 మార్కులు, వై గీత శ్రీ 583 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. అలాగే పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి కె.దివ్య 563 మార్కులు సాధించి మండలంలోనే అత్యధిక మార్కులు సాధించారు. ఎ. త్రిలోక పావణి 545 మార్కులు, డి తరణి 545 మార్కులు, సిహెచ్ నందిని 543 మార్కులు సాధించి మండలంలోనే టాపర్స్‌గా నిలిచారు. జెడ్పీటీసీ నాగమణి, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, విద్యా కమిటీలు విద్యార్దులను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పెండ్యాల హైస్కూల్ విద్యార్థిని వి.నాగలక్ష్మికి 554 అత్యధిక మార్కులు పదో తరగతి ఫలితాల్లో కంచికచర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన మొత్తం 454 మంది విద్యార్థులకు గానూ 345 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ తెలిపారు. మొత్తంగా మండలంలో 76 శాతం విద్యార్థులు తీర్ణులైనట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పెండ్యాల హైస్కూల్ విద్యార్థిని వి.నాగలక్ష్మి 600 కు 554 అత్యధిక మార్కులతో ప్రథమస్థానం, కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 99 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. పరిటాల హైస్కూల్లో 59 మందికి 47 మంది ఉత్తీర్ణులయ్యారని, గొట్టుముక్కల హైస్కూల్లో 28 మందికి 22 మంది ఉత్తీర్ణులై 79 శాతంతోనూ, మొగులూరు హైస్కూల్లో 55 మంది విద్యార్థులకు 38 మంది ఉత్తీర్ణులై 64 శాతంతోనూ, గని ఆత్కూరు హైస్కూల్లో 29 మందికి 25 మంది ఉత్తీర్ణులై 86 శాతంతోనూ, పెండ్యాల హైస్కూల్లో 90 మందికి 61 మంది ఉత్తీర్ణులై 68 శాతంతోనూ, గండేపల్లి హైస్కూల్లో 67 మంది విద్యార్థులకు 53 మంది ఉత్తీర్ణులై 79శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎంఈఓ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

టెన్త్‌లో పలు పాఠశాలల హవా

పది ఫలితాల్లో జడ్పీ విద్యార్థిని అఖిలకు 588 మార్కులు

ప్రజాశక్తి - ఉయ్యూరు : ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తుమ్మల అఖిల 588 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచింది. సోమవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గానూ 588 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండలంలో ప్రథమస్థానం సాధించింది. ప్రైవేట్ పాఠశాలల్లో ఫ్లోరా (కేశోర్ గౌతమ్) స్కూల్ విద్యార్థిని కొమ్ము హాసిని 593, శ్రీశ్రీనివాస అక్షరాలయం విద్యార్థిని ఎస్కె షఫీనా 588 మార్కులు సాధించి సత్తాచాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీశ్రీనివాసా విద్యాసంస్థల డైరెక్టర్లు పరుచూరి శ్రీనివాసరావు, నీలిమ అభినందించారు. శ్రీవిశ్వశాంతి స్కూల్ పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ శ్రీవిశ్వశాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ మాద సూర్యశేఖర్ తెలిపారు. ఇద్దరు విద్యార్థులు 587, మరొకరు 586 మార్కులు సాధించగా 65 మంది 500మార్కులకు పైగా, ప్రతి ము గ్గురిలో 500కు పైగా మార్కులు సాధించగా 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉయ్యూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తుమ్మల అఖిల కు 588/600 అత్యధిక మార్కులు రావడంతో ప్రధాన ఉపాధ్యాయులు పాతర్లంక శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

షహనాజ్ బేగం విజయం

ప్రజాశక్తి - చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతి ఫలితాలలో మండలంలో ప్రథమ స్థానం సాధించిన షహనాజ్ బేగం(566/600)ను సోమవారం ఆమె స్వగృహంలో కలిసి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ దేవరపల్లి సురేష్ బాబు అభినందించారు.

పెనమకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 90శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం బి.శ్రీనివాసరావు, ఎంఇఒ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. మత్తే వెంకట కిరణ్ కుమార్ 578, ఇంటూరి లీలా తన్మై 574, షేక్ అమీత్ జ 562 మార్కులు సాధించినట్లు తెలిపారు. 237 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 206 మంది ఉత్తీర్ణులయ్యారని 90 శాతం ఉత్తీర్ణత శాతాన్ని పెనమకూరు పాఠశాల కవచం చేస్తుందని తెలిపారు.

డ్వాక్రా సభ్యుల నిరసన

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : డ్వాక్రా రుణమాఫీలో గోల్‌మాల్ జరిగిందంటూ డ్వాక్రి గ్రూప్ సభ్యులు సోమవారం నిరసనకు దిగారు. కుమ్మమూరు భవాని డ్వాక్రా గ్రూపుకు చెందిన సభ్యులు 2021 సంవత్సరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 15 లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. అప్పటినుంచి మనిషికి 3,500 చొప్పున 10 మంది కలిపి కడుతున్నారు. తీసుకున్న ఈ రుణం తాలూకు డబ్బులు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీలో మాఫీ అవ్వలేదు. ఇదే విషయాన్ని బ్యాంక్ మేనేజర్‌తో సంప్రదింపులు జరపగా మీ గ్రూపు వారు రెండు సంవత్సరాల నుంచి రుణాలు కట్టడం లేదని తెలపడంతో వ్యవసాయ కార్మిక సంఘాలను నాయకులను ఆశ్రయించారు. పెనమకూరు స్టేట్ బ్యాంకు వద్ద సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సేలం ప్రకాష్ రావు, జుజ్జువరపు యోసేపు కొమ్మమూరు గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. విచారణ జరిపి గ్రూప్ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.

బద్రిరాజుపాలెంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : మండలంలోని బద్రిరాజుపాలెం గ్రామంలో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించి గ్రామంలో కన్నా ప్రసాద్‌కు చెందిన 2 ఎకరాలు, వీరంకి కోటేశ్వరరావుకు చెందిన ఆరు ఎకరాల, వనమాల వీరాంజనేయులుకు చెందిన 3.50ఎకరాల, వనమాల శ్రీనివాసరావుకు చెందిన నాలుగు ఎకరాల గడ్డివాములు దగ్ధమయ్యాయి. మండేపూడి రామ్ రెడ్డికి సంబంధించిన షుమారు 20పుట్లు విత్తనం పసుపురూ.1.20 లక్షల విలువ చేసే పసుపు అగ్నికి ఆహుతి అయింది. ఎవరో అనాలోచితంగా సిగరెట్టు తాగి విసరడం వల్ల అగ్ని ప్రమాదం సంభవించిన ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఉయ్యూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకుల మృతి

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : బైకును బస్సు ఢీకొట్టడంతో తల్లి, కొడుకు మృతి చెందిన విషాద ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చందర్లపాడు మండలం కోనయపాలెంకు చెందిన వనపర్తి సురేష్ (44) తన భార్య అంజమ్మ, కుమార్తె లాస్య, తల్లి ఆది లక్ష్మి (73)లను తన బైక్‌పై వత్సవాయి మండలం మంగొల్లు గ్రామం వెళ్తున్నాడు. సురేష్ మామ మృతిచెందడంతో చూడటానికి వెళ్తుండగా నవాబ్ పేట గ్రామ శివాలయం వద్దకు వెళ్ళేసరికి గ్రామంలో నుండి గ్రామ మెయిన్ రోడ్డు ఎక్కుతున్న విశ్వవాణి స్కూల్ బస్ సురేష్ బైక్‌ను ఢీ కొట్టింది. డ్రైవర్ అజాగ్రత్తగా, హారన్ కొట్టకుండా, నిర్లక్ష్యం గా బస్ నడుపుతూ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టగా ప్రమాద స్థలంలోనే సురేష్ తల్లి ఆది లక్ష్మి మతి చెందింది. గాయాలపాలైన సురేష్ ,అతని భార్య, కుమార్తెలను వైద్యం

నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ సురేష్ మృతిచెందాడు. ఐదేళ్ల లాస్య, భార్య అంజమ్మ విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. మృతుడు సురేష్ అన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : బొర్రా

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా వేదిక మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్ పేర్కొన్నారు. సిపిఎం, సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ

కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న బొర్రా కిరణ్

రాష్ట్రం విడిపోయిన తర్వాత టిడిపి కానీ వైసిపి కానీ అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపి, వైసిపికి ఏ పార్టీకి ఓటు వేసినా అది బిజెపికే ఓటు వేసినట్లు అవుతుందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడంలో, పోలవరం, చింతలపూడి, ఎత్తిపోతల పథకాలను పూర్తిచేయడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలు విఫలమయ్యాయని విమర్శించారు. ఓటు ద్వారానే బిజెపికి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోటేశ్వరరావు, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుండి మైలవరం వరకు ర్యాలీగా వచ్చారు. మైలవరం ఎల్ బి ఆర్ సి కళాశాల వద్ద సిపిఎం మండల నాయకులు స్వాగతం పలికారు.

పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సాధారణ భోగిల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ సోమవారం జగ్గయ్యపేట పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అశోక్ పోస్ట్ కార్డు ఉద్యమం గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యం పోరం చైర్మన్ పెంటి శ్రీనివాసరావు కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో తొక్కిసలాటల్లో చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 30 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉందన్నారు. ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్, న్యూఢిల్లీ-110011. చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు.

తనయుడితో కలిసి సింహాద్రి రమేష్ ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని బంధలాయి చెరువు గ్రామంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు వికాస్ బాబు బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర రావు తనయుడు రామ్ చరణ్‌లు తమ స్వగ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి బందరు పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సింహాద్రి రమేష్ బాబు పోటీ చేస్తున్నారని వారి ఎన్నికల గుర్తు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వారిరువురిని మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అగ్నికుల క్షత్రియుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని ఎన్డీఏ కూటమి బలపరిచిన బందరు పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. సోమవారం అవనిగడ్డలోని ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అవనిగడ్డ నియోజకవర్గం అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో బాలశౌరి బుద్ధ ప్రసాదులు పాల్గొని మాట్లాడారు. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో అగ్నికుల క్షత్రియులు అందరికీ అండగా ఉంటామని బాలశౌరి హామీ ఇచ్చారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పండగ బోనస్ వెంటనే చెల్లించాలని, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు, ఎఐటియుసి మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వలన కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, అధికారులు స్పందించి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో కార్మికులకు మార్చి నెల కొత్త వేతనం చెల్లించడం జరిగిందని, మచిలీపట్నంలో కార్మికులకు వేతనం, బోనస్ చెల్లించకపోవడం దుర్మార్గమని, కార్మికుల వేతనాలు కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లన

పెండింగ్లో ఉన్నాయని, అధికారులు స్పందించి వెంటనే వేతనాలు చెల్లించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కార్యదర్శివై ఈశ్వరరావు, తాడిశెట్టిరామకృష్ణ,అర్జున్ రావు సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు, మున్సిపల్ యూనియన్ కమిటీ సభ్యులు వై విజయ, సంఘం రెడ్డి కోటేశ్వరరావు, సిహెచ్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌ను స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో నోడల్ డిప్యూటీ కమీషనర్ ఎం.శంకరయ్య సోమ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, కేసుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ అక్రమ మద్యం నిల్వలను గుర్తించి, వాటిని నిల్వచేసి, ఓటర్లకు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠరెడ్డి, ఎస్.ఐ.జి .సునీల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : సహిత విద్య విభాగం సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 29 వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు నిర్వహించబడునని సమగ్ర శిక్ష ఎపిసి కె.రాములు నాయక్ తెలిపారు. 24న మచిలీపట్నం, 25 గుడివాడ, 26 కంకిపాడు, 27 చల్లపల్లి, 29 పామర్రులలో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలిమెంటరీ స్థాయి, సెకండరీ, సీనియర్ సెకండరీ స్థాయికి చెందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంబంధించిన ఈ నిర్ధారణ శిబిరాలను వినియోగించుకో వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

భూమిని కాపాడుకోవడం మన బాధ్యత

ప్రజాశక్తి - ఉయ్యూరు : సమస్త జీవకోటి భారాన్ని మోసే భూమి పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ప్రపంచ పుడమి పురస్కరించుకుని ఉయ్యూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భూ కాలుష్య నివార పరిరక్షణ అనే అంశముపై అవగాహనకు ఏర్పాటుచేసిన పోస్టర్లను సోమవారం ఆవిష్కరించి పోస్టర్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ తప్పిదంతో ప్రపంచవ్యాప్తంగా భూమి కాలుష్య కోరల్లో చిక్కుకుండా పాలిథిన్ వంటివి మట్టిలో కలసిపోక ఏళ్లతరబడి భూమిలో ఉండిపోతున్నా వివిధ రసాయనాలు, కర్మాగారాలు విడుదల చేసే వ్యర్థాలతో భవిష్యానికి గురవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. క్లబ్ అధ్యక్షుడు ఎమ్‌డి ఇస్మాయిల్ కార్యదర్శి నల్లా శ్రీనివాసరావు, ట్రెజరర్ పూర కిషోర్కుమార్ పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో పలు పాఠశాలల విజయకేతనం

నందిగామ జడ్పీ హెచ్‌లో 68శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - నందిగామ : పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు 68 శాతం ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి సోమవారం తెలిపారు. పాఠశాల విద్యార్థిని పి.నాగ ప్రతిభ 576/600 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ నిలిచారు. 230 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 156 మంది విద్యార్థులు పాసయ్యారని, 74 మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు.

శ్రీ చైతన్య ప్రభంజనం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం సృష్టించిందని పాఠశాల ప్రిన్సిపాల్ గుత్త ప్రదీప్ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాట్ల అక్షిత 589 మార్కులు, 585 దాటిన విద్యార్థులు ఐదుగురు, 580 దాటిన విద్యార్థులు 15 మంది, 550 మార్కులు దాటి 60 మంది పాసయ్యారని తెలిపారు. 500 మార్కులు దాటిన వారు 93 శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 139 మంది పదో తరగతి పరీక్షలు రాశారు. 139 మంది పాసయ్యారని తెలిపారు. విద్యార్థుల యావరేజ్ మార్క్స్ 515 అని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్ విద్యార్థులు స్వీట్లు పంచుకొని శ్రీ చైతన్య స్కూల్ ముందు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మరోసారి శ్రీ చైతన్య విద్యార్థులకు ఎదురులేదని ఫలితాలు వచ్చాయని, ఏదైనా శ్రీ చైతన్య టాప్ అని ప్రిన్సిపల్ ప్రదీప్ తెలిపారు. నందిగామ సర్కిల్లో పదోతరగతి ఫలితాల్లో బెస్ట్ యావరేజ్ కూడా శ్రీ చైతన్య స్కూల్ అని ప్రిన్సిపల్ తెలిపారు.

కాకతీయ అపోలో విద్యా సంస్థల ప్రతిభ

కాకతీయ అపోలో విద్యా సంస్థల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి నందిగామ నియోజకవర్గ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారని కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తికేయ తెలిపారు. కామా స్వప్నిక 590, మరో 12 మంది విద్యార్థులు 580 మార్కులు సాధించారని తెలిపారు. 11 మంది విద్యార్థులు 570, 17 మంది విద్యార్థులు 560 మార్కులు సాధించారని, 17 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారని, 102 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. 147 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 146 మంది విద్యార్థులు పాసయ్యారని తెలిపారు. 99.3 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

గురుకుల విద్యాలయం విజయభేరి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రంగాపురం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సగ్గుర్తి సిరి 586/600, చాట్ల వర్షిణి 569/600, పులపాక ప్రణ్వి 569/600, సగ్గుర్తి మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. రంగాపురం కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయంలో గరికే చామంతి 530 /600, తానంకి ప్రసన్న కుమారి 516/600 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ యం.శ్యామల తెలిపారు. గీతాంజలి హైస్కూల్‌లో పరమ రాంబాబు 585/600, కొండపల్లి ప్రసన్న 584/600 మార్కులు సాధించారని కరస్పాండెంట్ కె కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

వెల్లంకి జడ్‌పి పాఠశాల విద్యార్థి సమీనాకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు కేంద్రం పరిధిలోని వెల్లంకి జిల్లా పరిషత్ పాఠశాలలో షేక్ సమీనా ఆఫర్స్ ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జయంతి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పి సరిత 564 మార్కులతో రెండో స్థానం సాధించిందన్నారు.

'గీతాంజలి'కి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక తోటమూల గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో 39 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి తెలిపారు. జి.కావ్య 581/600 మార్కులు, జయంత్ రెడ్డి 575, జి.రుచిత రెడ్డి 573 25 మంది 500 పైగా మార్కులు వచ్చిన వారని తెలిపారు.

జి.కావ్య

వివేకానందలో 500కు పైగా మార్కులు

: గొల్లపూడిలోని వివేకానంద విద్యాలయంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు కింది విధంగా వచ్చినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ బి.సీతారామిరెడ్డి తెలిపారు. పాఠశాల నుండి 34 మంది పరీక్షలకు హాజరు కాగా 31 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అందులో ఐదుగురు 500 మార్కుల కుపైగా సాధించారన్నారు. తోటమూలలోని శ్రీ గాయత్రి విద్యాసంస్థలో దీపిక భారతి రెడ్డి 575 మార్కులు, పెద్దకామల్ల కళ్యాణి 575, విక్రుతి స్నేహలత 574 మార్కులు సాధించినట్లు కరెస్పాండెంట్ చిరుమామిళ్ల వేణుగోపాలరావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 మంది రాయగ 76 మంది ఉత్తీర్ణులైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కిరణ్ కుమార్ తెలిపారు. పెద్దగమల హరిణి 580, వేల్పుల విజయలక్ష్మి 567, కోట హరిణి 547 మార్కులు సాధించినట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో శ్రీకాకుళం మహేశ్వరి 541, గొల్లమందల ఉదయ 530 మార్కులు, ఇడుపులపాటి జ్యోతి 525 మార్కులతో మూడో స్థానాన్ని వశపరచుకుంది. పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉండగా, అందరూ ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ మోక్షగుండం వెంకట లక్ష్మి తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విజయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కూనపరాజుపర్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 75శాతం, రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 63శాతం, కుదప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 75శాతం, మద్దులపర్వ మోడల్ స్కూల్ 98 శాతం, రంగాపురం గురుకుల పాఠశాలలో 99శాతం, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 98శాతం, నాగులూరు హైస్కూల్‌లో 79శాతం, రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్‌లో 98శాతం, నారాయణ హైస్కూల్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి రమేష్ తెలిపారు.

100 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 820 మంది విద్యార్థులకు గానూ 819 మంది విద్యార్థులు హాజరు కాగా 734 మంది (90శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొదటి స్థానం ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్ (బాలికలు) పి.పూజ 581 మార్కులు, రెండవ స్థానం జడ్పీహెచ్ఎస్ (బాలికలు) సి.హెచ్. గాయత్రి 568 మార్కులు, మూడా స్థానం చిల్లకల్లు జిల్లా పరిషత్ పాఠశాల బి.రమ్యశ్రీ 564, పోచంపల్లి పాఠశాల 43 మంది విద్యార్థులకు 43 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎల్.చిట్టిబాబు తెలిపారు.

శ్రీ చైతన్య ప్రభంజనం

పట్టణంలోని జగ్గయ్య పేట శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విజయ భేరి మోగించారు. పాఠశాలలోని విద్యార్థి పసుపులేటి శరణ్య 595 మార్కులతో టౌన్‌ఫస్టుగా నిలిచి రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ కొనకంచి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా శరణ్యను ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాలలోని ప్రథమ స్థానంలో 58 మంది విద్యార్థులు, ద్వితీయ శ్రేణిలో నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ టి.వినోద్, డీన్ వి.కృష్ణ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి లిల్లీ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కొండపల్లి జెడ్‌పి బాలికోన్నత పాఠశాల విజయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఇబ్రహీంపట్నం మండల స్థాయిలో ప్రథమ స్థానం 577/600 సాధించిన కొండపల్లిలోని జెడ్‌పి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు బండారు ఉషారాణి 577 మార్కులతో, ఎస్.కె షఫీనా 577 మార్కులతో 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన వీరు ఇబ్రహీంపట్నం మండలం ప్రథమ స్థానాలు సాధించినట్లు తెలిపారు. నందిగామ ఉప విద్యాశాఖాధికారి ఎ.వెంకటప్పయ్య పిల్లలకు ఆశీస్సులు అందించారు. మరో విద్యార్థినీ జి.అలేఖ్య 558 మార్కులతో ద్వితీయ స్థానంలో, వై.మౌనిక 540 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని హెచ్ఎం బి.పద్మ లత తెలిపారు.

వెంట్ర ప్రగడ జడ్‌పిహెచ్ఎస్‌కు మొదటి స్థానం

ప్రజాశక్తి - పెదపారుపూడి : మండలంలోని 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మొత్తం 207 మంది పరీక్షకు హాజరవ్వగా, 186 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ బొడ్డు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలలో మొదట ర్యాంక్ ఏ బిందు అమూల్య 576 మార్కులు, యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.యశస్విని 560 మార్కులు సాధించినట్లు తెలిపారు.

శ్రీ చైతన్యకు రికార్డు స్థాయి ఫలితాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నగరంలోని శ్రీ చైతన్య విద్యార్థులు రికార్డు స్థాయి ఫలితాలు సాధించినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్ది నేని మురళీకృష్ణ తెలిపారు. ఎం.జీ.రోడ్డులోని శ్రీ చైతన్య కళాశాలలో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ విద్యార్థి పి.కమలినీ రాజ్ 597 మార్కులతో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. 595కు పైగా ఆరుగురు విద్యార్థులు, 590కి పైగా 66 మంది విద్యార్థులు , 585 మార్కులు పైగా 194 మంది, 580కి పైగా 399 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 550కి పైగా 1407 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 500 మార్కులు పైన 2594 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. స్టేట్ సిలబస్‌తో పాటు టెక్నో ప్రోగ్రాం, ఐ - కాన్, ఐపిఎల్, ఎంపిఎల్ వంటి ప్రోగ్రామ్స్ ద్వారా మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా తమ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అందరి సహకారం వల్లనే మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

కమలిని రాజ్

సాత్విక్

శరణ్య

సాధ్య

హర్షవర్ధన్ రెడ్డి

జెపి పాఠశాల విజయం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి లోని ఎం జె పి పాఠశాలలో 578 మార్కులతో షేక్ ఇస్మాయిల్, వత్సవాయి జడ్పీహెచ్ స్కూల్ జి.రాజ్యలక్ష్మి 577 మార్కులతో, ఎం.కీర్తన భాయి 576 మార్కులతో మండల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను ఏకంగా కైవశం చేసుకున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎల్ నాగరాజు మాట్లాడుతూ మండలంలో తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరు పాఠశాలలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాయన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్దేపల్లి శ్రావ్య వాసవి, హాల్ టికెట్ నెంబర్, 2413126159, 593 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. టి.వైష్ణవి 585 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది, ఎన్.తిలక్ 585 మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు. పి.సత్యసాయి 584 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఐనూల్ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇజిఎం మురళీకష్ణ, ఆర్ఐ వినోద్ కుమార్, డీన్ సుధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఎవి పాఠశాల విద్యార్థుల విజయ ప్రభంజనం

డి.ఎ.వి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు గణిత శాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టుల్లో 100/100 మార్కులు తెలుగులో 99/100 మార్కులు సాధించి అత్యద్భుతమైన ప్రగతిని కనబరిచి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. 579 మార్కులు సాధించిన జి.వింధ్య పాఠశాల ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచింది. అంతేకాకుండా 500 మార్కులు కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు 42 మంది ఉండటం గమనార్హం.

బెజవాడ రాజారావు హైస్కూలు విజయభేరి

ప్రజాశక్తి - భవానీపురం : 2023 - 24 పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్ విజయభేరి మోగించింది. పాఠశాల నుండి 49 మంది విద్యార్థులు హాజరు కాగా 47 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల కరెస్పాండెంట్ బెజవాడ రాజారావు తెలిపారు. జారాతబసుం 551 అత్యధిక మార్కులు సాధించగా, 549 మార్కులతో ధారావతు విఖిత్ సాయి కిరణ్ ద్వితీయ స్థానంలో, 544 మార్కులతో రంగాల హరిప్రియ తృతీయ స్థానంలో నిలిచారు. 500పైగా మార్కులు 12 మంది విద్యార్థులు, ఫస్ట్ క్లాస్ మార్కులు 40 మంది, సెకండ్ క్లాసులో 7 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు బెజవాడ రాజారావు తెలిపారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తాజాగా విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య వన్‌టౌన్ బ్రాంచ్‌కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. 100 శాతం ఉత్తీర్ణులతో పాఠశాలన్నిటికీ ఆదర్శంగా నిలిచింది. అత్యుత్తమ మార్కులు సాధించిన వన్‌టౌన్ బ్రాంచ్‌కి చెందిన పి.దర్శన 590 మార్కులు సాధించి శ్రీ చైతన్య ప్రథస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో డి.అమూల్య, 588 మార్కులు, టి.సిద్ధిష్ 580 తృతీయ స్థానంలో నిలిచారు. మొదటి డివిజన్లో 73 మంది విద్యార్థులు, రెండో డివిజన్లో 15 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె.సునీత మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల శ్రీ చైతన్య కరిక్యులమ్ వల్లనే ఇంతటి ఘన విజయం సాధించారని ఆమె అన్నారు. విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇజిఎం మురళీకృష్ణ, ఆర్‌పి.రాజేష్, డీన్ నరేష్, ఇన్‌ఛార్జిలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ గౌతమ్ విద్యార్థుల విజయకేతనం

చిట్టినగర్‌లోని శ్రీ గౌతమ్ స్కూల్ విద్యార్థులు విజయ యందుభి మోగించారు. ఈ సందర్భంగా సోమవారం 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదలైన సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టరు ఎన్.సూర్యారావు స్కూల్ ఆవరణలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరంలో 99.5 ఉత్తీర్ణత శాతంతో తమ పాఠశాల ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు. 600 మార్క్సుకు గానూ 584 మార్కులతో స్కూల్ టాపర్‌లుగా, తేజా కుమార్, దీపిక, నిఖిత, ప్రవల్లిక, హర్ష మంచి ఉత్తీర్ణత స్థానాలు సాధించినట్టు తెలిపారు. సబ్జెక్టుల వారీగా తెలుగు - 100 మార్కులు, ఇంగ్లీషు - 100, గణితం-100, సైన్స్-99, సోషల్ - 100, హిందీ - 94 మార్కులతో పాటు, 500 మార్కులతో 89 మంది, ప్రథమ శ్రేణిలో 158, ద్వితీయ శ్రేణిలో 30, తృతీయ శ్రేణి లో10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు.

భాష్యం ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో భాష్యం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని భాష్యం విద్యా సంస్థల కృష్ణా జిల్లా జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.జోషి, ఆర్.అరుణ తెలిపారు. నగరంలోని భాష్యం జోనల్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి 500 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 594 అత్యధిక మార్కులు తమ విద్యార్థి సాధించినట్లు తెలిపారు. 252 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.